నారా లోకేష్ ని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర-కందుకూరు: ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఈరోజు హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపినందుకు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో చేపట్టిన 200 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల గురించి లోకేష్ కి నాగేశ్వరరావు వివరించారు. కందుకూరు పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నందుకు, అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడూలేనంతగా పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతుండడంపట్ల నారా లోకేష్ సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను అభినందించారు. రాబోయే మూడేళ్లలో కందుకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధంచేసి తనకు ఇవ్వాలని లోకేష్ ఎమ్మెల్యేకు సూచించారు. ప్రతి పనిని తప్పక పూర్తిచేసేలా, నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమంలో పనులు మంజూరు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కుమారులు అవినాష్, సందీప్ చదువులు, వారి భవిష్యత్తు ప్రణాళికల గురించి లోకేష్ ఎంతో ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. వారితో విలువైన విషయాలను పంచుకోవడమే కాకుండా, నిరంతరం ప్రజాసేవలో భాగస్వాములు కావాలని సూచించారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఉపాధి జీవనాన్ని దెబ్బ తీసే కుట్రలు మానుకోండి

నూతన ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలి

సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య

విశాలాంధ్ర-కందుకూరు: గ్రామీణ ప్రాంతాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు ఉపాధి కల్పించుటకు ఆనాడు వామపక్షాల ఆధ్వర్యంలో పోరాటం చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని దానిని తుంగలో తొక్కి పేద ప్రజల ఉపాధి జీవనాన్ని దెబ్బ తీసే కుట్రలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆ కుట్రలు మానుకోవాలని లేనిపక్షంలో మళ్లీ పోరాటం కొనసాగిస్తామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మారుస్తూ పేద ప్రజల ఉపాధికి భంగం కలిగేలా జీవోను ప్రవేశపెట్టిందని దానిని వెనక్కి తీసుకోవాలని జాతీయ సమితి పిలుపులో భాగంగా వామపక్షాల ఆధ్వర్యంలో సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయ వద్ద సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు, సిపిఎం పట్టణ కార్యదర్శి గౌస్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు నాంచార్లు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రావుల వెంకయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పేద వర్గాలు, కార్మికులు, రైతులు, రైతు కూలీలను సర్వనాశనం చేసేందుకు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిరంతరం ప్రజా వ్యతిరేక చట్టాలు అమలు చేస్తుందని, అలాంటి సమయంలో వామపక్షాలు గళమెత్తి పేదలు, కార్మికులు, రైతులు, కూలీల పక్షాన నిలబడి అన్యాయం జరగకుండా వారికి అండగా నిలబడతామని ఆయన అన్నారు. ప్రాంతీయ పార్టీలు పేద ప్రజలు, రైతుల పక్షాన ఉంటామని ప్రగల్భాలు పలుకుతున్న వైసిపి పార్టీ నేతలు ప్రజలకు ఏ విధంగా సమాధానం చెప్పగలరు అని, సమాధానం వారి వద్ద ఉందా అని ప్రశ్నించారు. వారి రాజకీయ భవిష్యత్తును మెరుగుపరుచుకునేందుకు అధికారం కోసం ప్రాంతీయ పార్టీలు పోటీపడుతూ ప్రజలకు మోసపూరిత వాగ్దానాలను చేస్తారే తప్ప ప్రజల సమస్యలు పాలక పక్షాలకు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ మతం అజెండా ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతాలు అమలు చేయటమే బిజెపి లక్ష్యమని అలాంటి కుట్రలు తిప్పి కొట్టాల్సిన బాధ్యత ఈ సమాజంలో అందరిపై ఉందని అన్నారు. లేని పక్షంలో ఈ దేశాన్ని మతోన్మాద దేశంగా బిజెపి ముందుకు తీసుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మేధావులు వివిధ ఇతర రాజకీయ పార్టీలు ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. బిజెపి ప్రభుత్వ కుట్రలు అడ్డుకోకపోతే మరింత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని ఇలాంటి ఉపాధి హామీ చట్టాలు ఎన్నో నాశనం చేసే అవకాశాలు ఉన్నాయని అందరూ ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆనందమోహన్, నత్త రామారావు, ఉప్పుటూరి మాధవరావు, దుర్గా ప్రసాద్, ఆదినారాయణ, కోటేశ్వరరావు, నరసయ్య, సిపిఎం నాయకులు మున్వర్ సుల్తానా, మాలకొండ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

బీపీఎస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలో అతి పెద్ద ఐస్‌క్రీమ్, స్వీట్స్,బేకరీని నూతన భవనంలో రూపొందించిన బీపీఎస్ ను పున ప్రారంభించిన కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదుగా సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కి బెజవాడ ప్రకాష్ రావు దంపతులు,పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పూజా కార్యక్రమంలో పాల్గొని,వ్యాపారం సక్రమంగా అభివృద్ధి చెందాలని, సంస్థ మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కావలి ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించేలా ఇలాంటి వ్యాపార సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని బెజవాడ ప్రకాష్ రావు దంపతులకు సూచించారు. అనంతరం బెజవాడ ప్రకాష్ రావు దంపతలను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీపీఎస్ ద్వారా కావలి పట్టణ ప్రజలకు క్వాలిటీ ఐటమ్స్ స్వీట్స్,బేకరీని అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ని నిర్వాహకులు ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, వ్యాపారవేత్తలు,అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

వెంకటాచలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు జాతీయస్థాయి గుర్తింపు:కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ బాహ్య మూల్యాంకనంలో నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 84.29 శాతం స్కోర్‌తో నాణ్యత ధ్రువీకరణ పొందినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మూల్యాంకనం ద్వారా బృందం ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సదుపాయాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, రోగి సంతృప్తి వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి గుర్తింపును ప్రకటించినట్టు చెప్పారు. ఈ ప్రత్యేక గుర్తింపును సాధించిన వైద్యారోగ్య శాఖ వైద్యులు, అధికారులను కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలను సాధించడం ద్వారా ప్రజారోగ్య వ్యవస్థపై విశ్వాసం మరింత పెరుగుతుందని, రాష్ట్రంలో ఆరోగ్య సేవల బలోపేతానికి ఇది దోహదపడుతుందని కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి, వైద్య సేవల్లో రోగులు సంతృప్తి చెందేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

సచివాలయాల తనిఖీ

విశాలాంధ్ర-కలువాయి :కలువాయి మండలంలోని చీపినాపి, కేశమనేనిపల్లి, దాచూరు, కనుపూరు పల్లి గ్రామ సచివాలయాలను సోమవారం డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మానంద రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి సచివాల సిబ్బందితో మాట్లాడుతూ, అందరూ సమయపాలన పాటించాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, సర్వేలను త్వరగా పూర్తి చేయాలని, సచివాలయాలకు వచ్చే ప్రజల పట్ల అంకితభావంతో ఉండాలని మాట్లాడారు.

జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని తాసిల్దార్ కు వినతి

విశాలాంధ్ర :-మనుబోలు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని మనుబోలు తాహసిల్దార్ రమాదేవి కు సిపిఎం సోమవారం కొరియర్ లో వినతి పత్రాన్ని అందజేశారు. 2005లో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథక చట్టం సామాజిక న్యాయం ఆర్థిక స్వాతంత్రం తో పాటు పేదలకు భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి కలిగిందని తెలిపారు. మహమ్మారి కరుణ సమయంలో దేశమంతా చిన్న భిన్నమైన ఉపాధి హామీ పథకం కోట్లాదిమంది పేదలకు అన్నం పెట్టిందని తెలిపారు. ఏపీలో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని తొలగించి జి రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం అన్యాయమన్నారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వంపై 40 శాతం భారం మోపడం తగిన చర్య కాదని అన్నారు. 2005 మహాత్మా గాంధీ పేరిట ఉన్న చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవదానం, బిసి భాస్కర్, అది శేషయ్య తదితరులు ఉన్నారు.

మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టం కొనసాగించండి: వామపక్ష పార్టీలు డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మహాత్మాగాంధీ, గ్రామీణజాతీయ ఉపాధి హామీ చట్టం కొనసాగించండి అని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ డిమాండ్. డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. తొలుత నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ వద్ద నుండి ప్రదర్శనగా బయలుదేరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకొని నిరసన కార్యక్రమం చేపట్టాయి ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఉపాధి హామీచట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో వి బి జి రాం జీ పేరుతో తెచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి ఉపాధి కల్పనలో దోహదపడుతున్నటువంటి ఈ చట్టాన్ని రద్దు చేయాలని ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. 2005 ఉపాధి హామీ చట్టం కోసం ఆనాడు 64 మంది వామపక్ష పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యులు పార్లమెంటులో దీనిపైన సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలతో ప్రతిపాదనలతో ఈ చట్టాన్ని తీసుకొచ్చారని అయితే నేటి పాలకులు దీని పూర్తిగా రద్దు చేయాలని ఆలోచనతో పేర్లు మార్చడమే కాకఅందుకుఅవసరమైనటువంటి నిధుల కేటాయింపులు కూడా సంవత్స సంవత్సరానికి తగ్గించి వేస్తున్నారని గతంలో కేంద్ర ప్రభుత్వం 90% భరించగా రాష్ట్ర ప్రభుత్వం 10% అమలు జరిగి గ్రామీణ ప్రాంతాల్లోపేదరికనిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రం పేదలకు కల్పించింది. లక్షలాది ఎకరాల పేదలభూమీఅభివృద్ధిజరిగింది. కరోనా సమయములో దేశమంతా చిన్న భిన్నమైన గ్రామీణ ప్రాంతాల లో ఉపాధి హామీ చట్టం కోట్లాది మందికి ఉపాధి చూపించి అన్నం పెట్టింది. ఆంధ్రప్రదేశ్లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి ఆ చట్టంని నిర్వీర్యం చేయాలని బిజెపి కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని వారు ఆరోపించారు. పంచాయతీరాజ్ చట్టాని కివిరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ జి రాంజీ చట్టం చేయడం కోట్లాదిమంది పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది కాబట్టి 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలం చేస్తూ కుటుంబానికి రెండు వందల రోజులు పని కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని నూతనంగా తెచ్చిన జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈరోజు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేటువంటి ఈ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని పేరు మార్చి తన ఇష్టానుసారంగా కేంద్ర ప్రభుత్వం చేస్తుంటే అధికారం కూటమిలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కానీ జనసేన పార్టీ కానీ ప్రతిపక్షంగా ఉన్నటువంటి వైఎస్ఆర్సిపి కానీ మాట్లాడకపోవడం చూస్తుంటే వీరికి పేద ప్రజల పట్ల ఎంత గౌరవం అభిమానం ఉన్నదో అర్థమవుతుందని వారు విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ పథకం పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకులు తమ వైఖరి ఏమిటో తెలియజేయాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి ఈ పథకాన్ని యధాతథంగా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని పాపపక్ష పార్టీలు ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నంది పోగు రమణయ్య మధు కార్యవర్గ సభ్యులు సిరాజ్ షాన్వాజ్ సీనియర్ నాయకులు రామరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లీలామోహన్ ఉపాధ్యక్షులు కామేశ్వరరావు, ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు జిల్లాని ఖాన్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షకార్యదర్శులు గుది విజయ్ కుమార్ తల్లు సీనయ్య సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు కత్తి శ్రీనివాసులు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాంబాబు లు పాల్గొని తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు కూడా పాల్గొని తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేస్తూ వెంటనే ప్రభుత్వం ఈ పథకానికి పేరు ఇచ్చిన జీవోను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

అధికారుల నిర్లక్ష్యం-రోడ్డును పార్కింగా మార్చేశారు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉండే ప్రధాన రహదారి ప్రతి సోమవారం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీ లు ధర్నాలు ఆందోళన లు చేస్తుంటారు......ఆచారి విధి వైపు తూర్పు వైపు న కలెక్టర్ కార్యాలయం గోడ ను ఆనించి దాదాపు దారి పొడవునా కార్లు పార్కింగ్ చేసి ఉంటున్నారు... కనీసం ముప్పై అడుగులు కుడా లేని ఈ రోడ్డు లో వరుసగా అక్రమ పార్కింగ్ చేసి ప్రజలను వాహనదారుల ను తీవ్ర ఇబందు కు గురిచేస్తున్నారు కొందరు కారు ఓనర్లు అసలే చిన్ని రోడ్డు సగం రోడ్డు కార్ పార్కింగ్ కే సరిపోతుంది.. అది కూడా ఈ కార్లు ఏదో కాసేపు పెట్టి తీసేది ఉండదు నెల్ల ల తరబడి ఇక్కడే పార్కింగ్ చేసి ఉండటం గమనర్హం...తూర్పు వైపు కొత్తగా గేటు ఉంది ఆఫీస్ లోకి కూడా పోయిందుకు దారి లేకుండా అడ్డం గా వాహనాలు పెట్టి ఉంటున్నారు... సిబ్బంది సైతం లోపలికి రాక పోకలు సాగించాలంటే ఇబ్బంది కలుగుతుంది.ఏఒక్క రు పట్టించుకోవడం లేదు...కలెక్టర్ కార్యాలయం గోడను ఆనించి కార్లు తదితరవాహనాలు పార్కింగ్ చేసినందువల్ల ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఏ ప్రభుత్వఅధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు పెద్ద ఎత్తున్న విమర్శలు చేస్తున్నారు.ఇటు మున్సిపల్ కార్పొరేషన్... ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఎవరో ఒక్కరు స్పందించి వాహనాలపార్కింగ్ ను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

పేదల ఉపాధి ఉసురు తీస్తున్నారు

విశాలాంధ్ర-బుచ్చిరెడ్డిపాలెం: గ్రామీణ పేదలు,వ్యవసాయ కార్మికుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం ద్వారా వారి ఉపాధిని తీసేయడాన్ని ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.సోమవారం సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఏ పథకాన్ని మార్పు చేస్తూ కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.అనంతరం ఎంపీడీవో రంతుల్లయ్యకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి 20 సంవత్సరాలు పాటు గ్రామీణ గ్రామీణ పేద కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని ఈ పథకం మంజూరైన లక్షా ఇరవై వేల కోట్లుఏడాదికి ఉపయోగించుకొని గ్రామాలు అభివృద్ధి పథంలో నడిచాయి. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేర్లు పిచ్చి తోటి మహాత్మా గాంధీ పేరును తొలగించే సంకల్పంతో ఈ పథకానికె ఏసురు పెట్టారు. ఈ పథకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 90 శాతం 10 శాతం వాటాతో అమలు చేసేవారన్నారు. ఈ పథకానికి జి రామ్ జి అనే నామకరణం చేసిన తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60% 40% వాటాలతో మరో పథకం నిర్వహణలోకి వస్తుందన్నారు. గతంలో 10 శాతం నిధులు సమకూర్చేందుకు ఆపసోపాలు రాష్ట్రాలు పడ్డాయని 40% వాటా ఇచ్చే పరిస్థితిలేనందున తొందర్లోనే ఈ పథకాన్ని రద్దు చేసే అవకాశం ఉందన్నారు. దీనివలన గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు పనులు లేక బతుకు తెరువు కోసం వలసలు పోయే ప్రమాదం ఉందన్నారు.అందువలన కేంద్ర ప్రభుత్వం వెంటనే కొత్త పథకాన్ని రద్దుచేసి పాతగా ఉన్న ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని కొనసాగించాలన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం బలం వల్లే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉందని కేంద్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి పని చేయించుకోవాల్సిన కూటమిపాలకులు వారి అడుగులకు మడుగులు వత్తుతూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తూ ఉపాధి ఉసురు తీస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ వెంకంరాజు సిఐటియు మండల కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అధ్యక్షులు తంబి రమణయ్య రైతు సంఘం నాయకులు షేక్ జానీ భాష,కందికట్టు వెంకటరమణయ్య సిఐటియు నాయకులు మాల్యాద్రి, మున్నా కార్యకర్తలు పాల్గొన్నారు.

జనబాట పోస్టర్లు, యాప్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన "కరెంటోళ్ళ జనబాట"లి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు, యాప్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. వినియోగదారుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకువచ్చారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నేరుగా గ్రామాలు, పట్టణ వార్డుల్లో పర్యటించి వినియోగదారులతోమమేకమవుతారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం, శుక్రవారం క్రింది స్థాయి సిబ్బందినుంచిఉన్నతాధికారుల వరకు నిర్దేశిత గ్రామాల్లో పర్యటనలు నిర్వహిస్తారు. 11 కేవీ, ఎల్‌టీ, వ్యవసాయ విద్యుత్ లైన్లను పరిశీలించి చెట్ల కొమ్మల తొలగింపు, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల మార్పు, వేలాడుతున్న తీగల సరిచేత వంటి భద్రతా చర్యలు చేపడతారు. క్షేత్రస్థాయిలో సమస్యల గుర్తింపు ద్వారా వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతోపాటు విద్యుత్ నష్టాలను అరికట్టడమేఈ కార్యక్రమంఉద్దేశమనిఅధికారులు తెలిపారు. విద్యుత్ భద్రత దృష్ట వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలు మార్పు చేయడం క్రిందకు వేలాడుతున్న తీగలు, వాలిపోయిన స్తంభాలు, ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే గుర్తించిమరమ్మతులు చేయాలని, అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెల ఎత్తులు పెంచాలని లేదా ఫెన్సింగ్ఏర్పాట. గ్రూప్ ఆఫ్ సోలార్ ప్లాంట్లకు ప్రోత్సాహం, స్మార్ట్‌మీటర్లపైవినియోగదారులకు అవగాహన కల్పించడం స్మార్ట్ మీటర్లు పై ఉన్న అనుమానాలను నివృత్తి చేయడంజరుగుతుందన్నారు. విద్యుత్ప్రమాదాలనివారణకు ప్రజల సహకారం అవసరం. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు విద్యుత్ శాఖకు పూర్తి సహకారం అందించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. రాఘవేంద్రం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాల చంద్ర,శ్రీధర్,లక్ష్మీనారాయణ,పరందామయ్య, బెనర్జీ, భాను నాయక్, డిఈఈ మునీంద్ర విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లాలోనే

రాపూరు మండలాన్ని కోనసాగించాలి

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మం డలాన్ని నెల్లూరు జిల్లా లోనె కోన సాగించాలని రాపూరు జెఏసి ఆధ్వ ర్యంలో జడ్ పి వైస్ చెర్మెన్ చిగురు పాటి ప్రసన్న,రాపూరు మండల తెలుగు దేశం అధ్యక్షులు చెన్ను కిశోర్ రెడ్డి, సోసైటి మాజీ చెర్మన్ చెన్ను భాస్కర్ రెడ్డి,నల్లవడ్ల వేంకట్ర మణారెడ్డి, మం డల తెలుగుదేశం కార్యదర్శి మూరంరెడ్డి మధుసూద న్ రెడ్డి,మండల వ్యవసాయ మార్కె టింగ్ డైరెక్ట ర్ గంగిశెట్టి వేంకటేశ్వ ర్లు, తెలుగు దేశం నాయకులు, బిజెపి నాయకుల తో కలిసి జేఏసి నాయకులు రాపూరు మండల ప్రముఖ వ్యాపారవేత్త దామిశెట్టి సురేష్,మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సయీద్, ఎస్సీ బిసి, మరి యు యునైటెడ్ ఫోరం జిల్లా అధ్య క్షురాలు సయ్యద్ ఆరీఫా,ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రతినిధి గోవిందు రంగ య్యరిటైడ్ టీచర్ ఇబ్రహిం, సికింద ర్,ఫైరోజ్,అహమ్మద్ బాషా,జెఏసి సభ్యులు, రాపూరు మండలం లోని 21 పంచాయతీల తీర్మానం తో ర్యాలీ గా బయలుదెరి కలెక్టర్ లెట్ లో కలెక్టర్ కు వినతి పత్రం సమర్పిం చారు. ఈ కార్యక్రమములో రాపూ రు మండలంలో 21 పంచాయతీల కు సంబందించిన స్థానికులు పాల్గొన్నారు.

శాంతారామం ఫౌండేషన్ సేవలు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : శాంతారామం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు అవసరమైన స్కూలు, కాలేజీ లకు ఫీజు చెల్లించేందుకు తమ ఫౌండేషన్ సిద్ధంగా ఉందని. గత మూడు సంవత్సరాల కిందట కేవలం ఇద్దరు విద్యార్థులకు ఫీజు అందించిన మా శాంతారామం ఫౌండేషన్ ఈ సంవత్సరం24 మంది హై స్కూల్, కాలేజీ విద్యార్థులకు అవసరమైనటువంటి ఫీజులతోపాటు వారికి పౌష్టికాహారాన్ని కూడా క్రమం తప్పకుండా ప్రతినెల అందించాలనే తలంపుతో ఈ సంస్థను ప్రారంభించామని సంస్థ వ్యవస్థాపకురాలు వివేకం అపర్ణ సిద్ధార్థ తెలిపారు. తమ సంస్థను మొత్తం దక్షిణ భారతదేశంలో విస్తరింప చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని గత మూడు సంవత్సరాలుగా తమిళనాడు కె పరిమితమైన మా సంస్థ సేవలు రానున్న విద్య సంవత్సరము నుండి ఆంధ్రప్రదేశ్ లో కూడా విస్తరింప చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని గత మూడు సంవత్సరాల నుంచి కేవలం మా సొంత నిధులతో ఈసంస్థనునిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సంస్థప్రారంభించడంలో తన ఉద్దేశం తన తండ్రి భారత కమ్యూనిస్టు పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శిగా పనిచేసే ఎంతోమంది పేదలు, కార్మికుల కర్షకుల అభ్యున్నతి కోసంకృషి చేశారని వారి ఆశయాల అనుగుణంగా కొనసాగించాలనితలంపుతోనే ఈ ట్రస్టును ప్రారంభించామని ఇందుకు తన భర్త సిద్ధార్థ తన కుటుంబ సభ్యులు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని ఈ సంస్థను మరింత విస్తరించేందుకు అన్ని వర్గాల ప్రజలను సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాను. ఆర్థికంగా ఎవరైనా మా ట్రస్ట్ కు విరాళాలు అందజేసిన వారికి ఇన్కమ్ టాక్స్ ద్వారా వచ్చే రాయితీ కూడా లభిస్తుందని కనుక మేము తలపెట్టినటువంటి ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు సహకారం అందిస్తారని కోరుతున్నారు మా వెబ్సైట్: %ష్మష ఖత్ప్రతీఖ్మఖఎ.టశీబఅఖ్శీశీఅ %ద్వా రాసంప్రదించవచ్చని వివేకంఅపర్ణా సిద్ధార్థ తెలిపారు.

నారాయణ మెమోరియల్ అవార్డు బంగారు పతకాన్ని సాధించిన

మొగిలిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు

విశాలాంధ్ర-లింగసముద్రం: తెలంగాణ వరంగల్ జిల్లా ఫోటో,వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ స్వర్ణోత్సవాల సందర్భంగా జాతీయ స్థాయి ఫోటో పోటీలు నిర్వహించారు. దీనిలో అరువందలకు పై గా ఎంట్రీ లు రావడం జరిగింది. ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా లింగసముద్రం మండలం మొగిలిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. సూర్య ప్రకాశ రావు లంబాడీల జీవన శైలి పై తీసిన చిత్రానికి లేట్ శ్రీ బిట్లా నారాయణ మెమోరియల్ అవార్డు బంగారు పతకాన్ని తేదీ 21/12/25 సాయంత్రం హనుమకొండ కాళోజి కళాక్షేత్రం లొ నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకల లొ బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు,మిత్రులు వారిని అభినందించడం జరిగింది.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

విశాలాంధ్ర: -మనుబోలు: జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మనుబోలు బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పిల్లలు ప్రాజెక్ట్ వర్కులు, క్విజ్ పోటీలు పాల్గొన్నారు. గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన స్మరించుకుంటూ ఈ వేడుకలు నిర్వహించామని ప్రధానోపాధ్యాయులు అమూల్యకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్యామల జ్యోతి మల్లికార్జున్, శ్రీనివాసులు ,కామేశ్వరి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్‌కు హెపటైటీస్ వాక్సిన్ సమకూర్చుతాం : ఆర్డీ విల్సన్

విశాలాంధ్ర -కావలి: కావలి రెడ్ క్రాస్ ను సందర్శించిన ఏపీ తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్డీ విల్సన్ కావలి రెడ్ క్రాస్ కు కామెర్ల వ్యాధిని నిరోధించే హెపటైటిస్ వాక్సిన్ సమకూర్చుతానని, ఆ వాక్సిన్ ను సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో చదువుకునే విద్యార్థులకు వేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్డీ విల్సన్ కోరారు. సోమవారం ఆయన కావలి రెడ్ క్రాస్‌ను సందర్శించి, అక్కడ నిర్వహించే సేవల గురించి రెడ్ క్రాస్ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి శ్రీహరిరావు ఆహ్వానం మేరకు విజయవాడలోని ఏపీ రెడ్ క్రాస్ ప్రధాన కేంద్రాన్ని సందర్శించానని, ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావు, వైస్ చైర్మన్ పి రామచంద్రరాజు కావలి రెడ్ క్రాస్ సేవలను ప్రశంసించారని అన్నారు. తనవంతుగా కావలి రెడ్ క్రాస్ కు సహకరిస్తానని అన్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ తో మాట్లాడి ప్రభుత్వాపరంగా కొన్ని సదుపాయాలు అందేవిధంగా ప్రయత్నిస్తానని అన్నారు. రెడ్ క్రాస్ ప్రతినిధులు, సిబ్బంది ఆర్డీ విల్సన్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, జనిగర్ల మనోహర్, బీజేపీ నేతలు కంచర్ల మురళీకృష్ణ నాయుడు, కె బ్రహ్మానందం, అంచిపాకు కమల, మందా కిరణ్ కుమార్, జలదంకి ఎంపిటిసి కె మాధవరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర - పొదలకూరు శ్రీనివాస రామానుజన్ జన్మదినోత్సవం పురస్కరించుకొని పొదలకూరు అమరావతి పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరెస్పాండంట్ కె. సురేష్ మరియు సతీమణి మంజుల రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి,విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ రామానుజన్ ను ఆదర్శంగా తీసుకోవాలని, కష్టపడితే ఏమైనా సాధించ వచ్చని తెలియజేసారు. ప్రదర్శించిన నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వహించిన క్విజ్,ప్రతిభా పరీక్ష, నమూనాల విభాగంలో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులకు సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కండలేరు సమస్యలు పరిష్కరించండి: మిడతల రమేష్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కండలేరు సమస్యలు పరిష్కరించాలని తెలుగు గంగ ఎస్ఈ సుబ్రహ్మణ్యేశ్వర శర్మకు బిజెపి నేత మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. జలాశయం నిర్మాణంలో తమ తల్లి లాంటి భూమిని గ్రామస్తుల నుండి సేకరించారు. భూ సేకరణ సమయంలో ఇంటికొక ఉద్యోగ హామీని నేడు ప్రభుత్వాలు విస్మరించాయి. భూమిని ప్రభుత్వం తీసుకునే సమయంలో వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిందేనని వ్యాఖ్యానాలు చేశారు. ఇప్పటికే 600 మందికి దారులు ఉద్యోగంతో సమానమైన పరిహారం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సుమారు 1500 మంది ప్రత్యేక జాబితాలో తమ పేర్లు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 350 కోట్లతో కండలేరు మట్టి కట్టను వెంటనే పటిష్టపరిచాలన్నారు. కండలేరును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు అన్ని వస్తువులు సౌకర్యాలు ఉన్నాయి. డ్యామ్ ఆధునికరించి పర్యాటక కేంద్రంగా మార్చి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చేలా చర్యలు తీసుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరాల సుబ్బారెడ్డి. నారాయణ యాదవ్. ప్రభాకర్ యాదవ్. మేళంగి మాల్యాద్రి ఆదినారాయణ లక్ష్మణరావు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో అమ్మవారిపాలెం విద్యార్థులు

విశాలాంధ్ర - పొదలకూరు దుత్తలూరు లోని సీడ్స్ (సోషల్ ఎంపవర్మెంట్ అండ్ ఎకనామిక్ డెవలప్మెంట్ సొసైటీ)స్వచ్ఛంద నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో పొదలకూరు మండలం అమ్మవారిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు రావులపల్లి వెంకట చరిత్, నాగినేని పెంచల కిషోర్, గోవిందు నవదీప్, పొదలకూరు ప్రియాంక, కలికి పెంచల చాణక్య లు అద్భుతమైన ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించారు. ఈ పోటీలకు జిల్లా లోని 38 మండలాల 38 టీమ్స్ పాల్గొన్నాయి. ద్వితీయ స్థానం సాధించిన అమ్మవారిపాలెం విద్యార్థులకు సీడ్స్ సంస్థ వ్యవస్థాపకులు రామిరెడ్డి చంద్రమౌళీశ్వర్ రెడ్డి 15 వేల నగదు బహుమతి, ట్రోఫీ, మెడల్, స్కూల్ బ్యాగ్, టీ షర్ట్ ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల లో జరిగిన అభినందన కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జులేకబీ విద్యార్థుల కృషిని కొనియాడారు. క్విజ్ గైడ్ టీచర్, ఫిజికల్ డైరెక్టర్ సురేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి పోటీలో పాల్గొని విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సుభాషిణి, ఖాజారంతుల్లా, పద్మ, చంద్రకళ, ఇమానుయేల్, రియాజ్, కరిష్మా లు విద్యార్థులను అభినందించి మిఠాయిలు పంచి పెట్టారు.

నూరు శాతం పల్స్ పోలియో

విశాలాంధ్ర -ముత్తుకూరు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మండలంలో నూరు శాతం పోలియో చుక్కలు పిల్లలకు వేయడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు దేవి కృప తెలిపారు. సోమవారంపల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 73 బూతులలో రెండవ రోజు నాటికి 7,586 మంది పిల్లలకు చుక్కలు మందు వేయడంతో నూరు శాతం పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. ఇంటింటి సర్వే ద్వారా జరుగతున్న కార్యక్రమాన్ని వైద్యాధికారి సుబ్బారెడ్డి పాలెం, నారికేళ్లపల్లి, ముత్తుకూరు లోని కొత్త హరిజన వాడ, కోనేటిమిట్ట తదితర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. మూడవ రోజు మంగళవారం కూడా ఇంటి ఇంటికి తిరిగి లబ్ధిదారులకు పోలియో చుక్కలు వేస్తారన్నారు. పోలియో రహిత సమాజం స్థాపించుకునేందుకు ప్రతీ ఒక్క తల్లి తండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బూదురు బాలకృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టైక్వాండోలో మండల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర- తోటపల్లి గూడూరు తోటపల్లి గూడూరు మండలంలోని విద్యార్థులు జిల్లా తైక్వాండకాంపిటీషన్స్ లో విశేష ప్రతిభ కనబరిచి మూడో స్థానం దక్కించుకున్నారు . ఈ టైక్వాండో పోటీలలో జిల్లా వ్యాప్తంగా మన మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు వి ఎస్ ఎస్ టైక్వాండో క్లబ్ కోచ్ టైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పాల్గొన్నారు అన్ని కేటగిరిలలో 7 గోల్డ్ మెడల్స్, 8 సిల్వర్ మెడల్స్,3 బ్రాంచ్ మెడల్స్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కోచ్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ తమ స్టూడెంట్స్ ని అభినందించారు. టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నందువలన విద్యార్థిని,విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. తక్కువ కాలంలోనే మంచి మెరుగైన ఆరంభం లభించడం బాధ్యతను పెంచిందని తెలిపారు. భవిష్యత్తులో మండలం నుంచి ఎందరో ఛాంపియన్లు రావాలని ఆకాంక్షించారు.

విజ్ఞప్తులను సంబంధిత అధికారులు పరిష్కరించాలి:కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కలెక్టరేట్లోనితిక్కనప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలోకలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు,, డిఆర్‌వో విజయకుమార్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీధర్‌రెడ్డి, డిపిఓ వసుమతి, డ్వామా పి.డి.గంగా భవాని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ యస్.యల్ .ఏ పోకుండాచూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం జిల్లా మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితరఏర్పాట్లతో వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఏపీని 'అత్యాచార ఆంధ్రప్రదేశ్'గా మార్చారు

వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఏపీని 'అత్యాచార ఆంధ్రప్రదేశ్'గా మార్చారని వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత మండిపడ్డారు. 18 నెలల కూటమి పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మంగళగిరిలో 13 ఏళ్ల బాలికపై నలుగురు వ్యక్తులు అత్యాచారం చేశారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఈ ప్రభుత్వం పోలీసులు ప్రజల రక్షణకు కాకుండా ప్రతిపక్షాన్ని అణిచివేసేందుకు ఉపయోగించుకుంటుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని చెప్పడానికి ఇటీవల కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా రాసిన లేఖే నిదర్శనమన్నారు. నెల్లూరులోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ తీరును ఎండగట్టారు. కూటమి ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ లేదన్న విషయం స్పష్టమైంది. ఆంధ్రప్రదేశ్‌ను కాస్త 'అత్యాచార ఆంధ్రప్రదేశ్'గా మార్చేశారు. ఏ పత్రిక చూసినా మహిళలపై అఘాయిత్యాలే కనిపిస్తున్నాయి. చావు లేదన్న ఊరు లేదన్నట్లుగా ప్రతి ఊరిలో, ప్రతి రోజు ఎవరో ఒకరు మహిళలు వేధింపులకు గురవుతున్న పరిస్థితి ఉంది. శాంతిభద్రతలను ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసింది. ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయాలన్న ఉద్దేశంతో పోలీసులు పనిచేస్తున్నారే తప్ప, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను విస్మరించారు. పోలీసు వ్యవస్థను ప్రతిపక్షాన్ని అణిచివేయడానికి ఉపయోగిస్తున్నారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మహిళల భద్రత కోసం ప్రత్యేక యాప్‌లు, కఠిన చట్టాలు తీసుకువచ్చారు. కానీ ప్రస్తుతం ఏం జరిగినా పట్టించుకునే నాథుడు లేని పరిస్థితి నెలకొంది. వైయస్ జగన్ చేతల ముఖ్య మంత్రి..చంద్రబాబు మాటల ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలనలో మహిళల భద్రతకు అనేక సంస్కరణలు చేశారు. చంద్రబాబు నాయుడు మాటలకే పరిమితమయ్యారు, నేరస్థులపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పే డైలాగ్‌లు మాత్రమే ఆయన నోట వినిపిస్తాయి. మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా ఈ ప్రభుత్వం స్పందించడంలేదు. ముఖ్యమంత్రి కుమారుడు నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరిలో 13 ఏళ్ల బాలికపై అఘాయిత్యం జరిగింది, నాలుగు రోజుల తర్వాత బయటికి వచ్చిన బాలిక ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. బాధితురాలు తప్పించుకున్న తర్వాత కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి చేతులు దులుపుకున్నారు. కేసులు పెట్టడమే పోలీసుల పని కాదు, ప్రజలకు రక్షణ కల్పించడం వారి ప్రధాన బాధ్యత కాదా?. ఇలాంటి ఘోర సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకునే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా?

మహిళల భద్రతకు వైయస్ జగన్ ప్రాధాన్యం

వైయస్ జగన్ ప్రభుత్వంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. మహిళల రక్షణ కోసం దిశ యాప్‌ను ప్రవేశపెట్టడమే కాకుండా, ప్రత్యేకంగా దిశా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసి, మహిళా పోలీసులను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేశారు. దిశ యాప్‌కు సమాచారం ఇచ్చిన ఐదు నిమిషాల్లోనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకునే వ్యవస్థ అప్పట్లో పనిచేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల భద్రతపై శ్రద్ధ చూపడంలో పూర్తిగా విఫలమైంది. ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన "పథకాలు" అంటే కల్తీ మద్యం, గంజాయి, బెల్ట్‌షాపుల ద్వారా మద్యం ఏరులై పారడమే. బార్లు, పర్మిట్ రూములు, మద్యం షాపులే టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన కార్యక్రమాలుగా మారాయి. చంద్రబాబు నాయుడు మాత్రం మహిళల జోలికి వస్తే అది నేరస్తులకు చివరి రోజు అంటూ డైలాగ్‌లు చెబుతారే తప్ప, వాస్తవంగా మహిళల రక్షణ కోసం తీసుకున్న చర్యలు ఏవీ లేవు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు మహిళల రక్షణ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని పెద్ద పెద్ద మాటలు చెప్పారు, అప్పట్లో 30 వేల మంది మహిళలు వాలంటీర్ల వల్ల మిస్సయ్యారని ఆరోపణలు చేశారు. అయితే ఇప్పుడు వాలంటీర్ వ్యవస్థే లేదు, మరి ఈ రోజున జరుగుతున్న అఘాయిత్యాలకు బాధ్యత ఎవరిది?. వాలంటీర్ వ్యవస్థ ఉన్న సమయంలో మహిళలకు సంబంధించిన ఏ చిన్న ఘటన జరిగినా సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు వెంటనే స్పందించి చర్యలు తీసుకునేవారు. కానీ ఈ రోజు సచివాలయ వ్యవస్థనే పూర్తిగా తొలగించడంతో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో సాక్ష్యాత్తు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చంద్రబాబు నాయుడికి రాసిన లేఖే నిదర్శనం. ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీ కాల్ రెస్పాన్స్ టైం అత్యంత బలహీనంగా ఉందని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. చండీగఢ్‌లో ఎమర్జెన్సీ కాల్‌కు సగటు స్పందన సమయం 5.8 నిమిషాలు ఉంటే, ఏపీలో అది 25.5 నిమిషాలకు చేరింది. నిమిషాల్లో స్పందించాల్సిన సేవలు అర్ధగంట సేపు స్పందించని పరిస్థితి ఉంది, ప్రాణం పోయాకే ఈ ప్రభుత్వానికి విషయం అర్థమవుతోందా?. అమిత్ షా రాసిన లేఖ నిజం కాదా?, ఈ విషయంపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలి. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, హెూం మంత్రి, డీజీపీలు ప్రజల భద్రతపై కాకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా గళం విప్పేవారిని అణచివేయడంపైనే దృష్టి పెట్టారు. అక్రమ కేసులు పెట్టడం, వేధింపులు చేయడం ప్రభుత్వ దినచర్యగా మారింది, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని అరెస్టు చేయాలనే ఆదేశాలు ఇస్తున్నారే తప్ప, నేరాలను అరికట్టేందుకు పోలీసులను ఉపయోగించడం లేదు. వైయస్ జగన్ ప్రభుత్వంలో మద్యాన్ని ప్రభుత్వమే విక్రయించేది, ఇవాళ కూటమి ప్రభుత్వం వచ్చాక మద్యాన్ని ప్రైవేట్ పరం చేసింది. మెడికల్ కాలేజీలు, రోడ్లు పీపీపీ విధానంలో అప్పగిస్తున్నారు. తరువాత పోలీసులను కూడా ప్రైవేట్ పరం చేస్తే.. ఆ తరువాత ఏముంటుంది?. చంద్రబాబు ఆలోచనా విధానం ఎలా ఉందంటే పబ్లిక్ సెక్టార్ గవర్నెన్స్ బాగోలేదు..ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు సరిగ్గా పని చేయడం లేదు..కాబట్టి అన్ని ప్రైవేట్‌పరం చేసి సీఈవో సీట్లో కూర్చున్నట్లు తాను మాత్రం ముఖ్యమంత్రి సీట్లో కూర్చోవాలనుకుంటున్నారు. నెల్లూరులో మహిళా ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్‌పై దాడి ఘటనను ప్రస్తావిస్తూ, ఈ పరిస్థితుల్లో మహిళలకే కాదు పురుషులకైనా భద్రత ఉందా అని కాకాణి పూజిత ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు కక్షసాధింపులు పక్కనబెట్టి ప్రజలకు కనీస రక్షణ కల్పించేందుకు దృష్టి పెట్టాలని కాకాణి పూజిత డిమాండ్ చేశారు.

కలువాయిలో వైసీపీ నిరసన గర్జన- పెద్ద సంఖ్యలో ప్రజలు భారీ ర్యాలీ

విశాలాంధ్ర-కలువాయి: నెల్లూరు జిల్లా కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సోమవారం కలువాయి మండల వైసిపి మండల అధ్యక్షులు మాకిరెడ్డి వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం నుంచి గ్రామ దేవత శ్రీ కలువాయమ్మ తల్లి దేవస్థానం వరకు తిరుపతి వద్దు %-% నెల్లూరు ముద్దు", "కలువాయి మండలం నెల్లూరులోనే ఉండాలి" అని నినాదాలు చేశారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలువాయి మండల ప్రజల కోరిక మేరకు ఈ మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని జడ్పీ సమావేశంలో తీర్మానం చేశామన్నారు, కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ , ఈ మూడు మండలాలను తిరుపతి లో కలపడం వలన రైతులకు నీటి సమస్యలు వస్తాయని అన్నారు, కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలు గాలికి వదిలేసిందన్నారు, మా పార్టీ సిద్ధాంతం ఈ మూడు మండలాలను నెల్లూరు జిల్లాలో కొనసాగించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ పంగ పెంచల నరసారెడ్డి,అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు,వైసీపీ నాయకులు, కార్తీక్, మధు, జిలాని భాష, భక్తవత్సల రెడ్డి, రమణారెడ్డి, సుధీర్,నవీన్, భరత్ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

గురువుల ప్రేరణతోనే విద్యార్థులు లక్ష్యాలను నిర్ధారించుకుంటారు

- విఎస్ యూనివర్సిటీ పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు

- ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

విశాలాంధ్ర-కావలి: గురువుల ప్రేరణతోనే విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను నిర్ధారించు కుంటారని, తానూ గురువుల ప్రభావంతోనే ఈ స్థాయికి చేరుకు న్నానని విక్రమ సింహ పురి యూనివర్సిటీ కావలి పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కావలి పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీలో ఫుడ్ ఫెస్టివల్‌తో పాటు మ్యూజిక్ షో ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల వంటకాలు సందర్శకులను ఆకట్టుకుని నోరూరించాయి. కాలేజీ ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ శ్రీనివాసులు హాజరయ్యారు. ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన ఆయన, విద్యార్థులు సిద్ధం చేసిన వంట కాలను పరిశీలించి రుచి చూశారు. వంటకాలు అత్యంత అద్భుతంగా ఉన్నాయని కొని యాడుతూ, విద్యార్థుల సృజనాత్మకతను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మంచి ఆరోగ్యం, చక్కని ఆలోచన, సరైన భోజనం మనిషికి శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తా యని అన్నారు. ప్రశాంతంగా, ఇష్టమైన ఆహారం తీసుకోవడం వల్ల ఆలోచనా శక్తి పెరిగి జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించడానికి దోహదపడుతుందని చెప్పారు. కళాశాల స్థాయిలో ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో కొత్తదనం వెతకడం, కలిసి పని చేయడం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీ యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఎంతో ఆసక్తితో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ప్రశంసించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్%-%మ్యూజిక్ షోలో కాలేజీ ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీకి

విరాళాలు అందించిన వివేకం రామరాజు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తన పుస్తకావిష్కరణ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీకి లక్ష రూపాయలు విరాళాన్ని అందించిన వివేకం రామరాజు పార్టీకి లక్ష రూపాయలు విరాళం సిపిఐ రాష్ట్ర సమితికి 50వేల రూపాయలు నెల్లూరు జిల్లా సమితికి 50 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని వివేకం రామరాజు కుటుంబ సభ్యులు భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా విరాళాన్ని సిపిఐ కంట్రోల్ కమిషన్ చైర్మన్ సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కే నారాయణ ద్వారా రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్యకు జిల్లా కార్యదర్శి అరిగెల సాయికి అందజేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో తన పాత్ర పై రచించిన స్వీయ చరిత్ర పుస్తక ఆవిష్కరణ ఆవిష్కరణ కు విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించిన సిపిఐ జాతీయ నాయకులు ఓకే నారాయణకు రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య కు నెల్లూరు జిల్లా కార్యదర్శి అరిగేలా సాయికి అదేవిధంగా తన ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన నెల్లూరు ఉమ్మడి జిల్లా నాయకులకు ప్రజాసంఘాల నాయకులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు కుటుంబ సభ్యుల తరఫున రామరాజు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -వరికుంటపాడు విరువూరు జెడ్ పి హెచ్ స్కూల్లో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు హెచ్ ఎమ్ సర్ ఎన్ రామ్మోహనరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీనివాస రామానుజన్ జీవితంలో నాల్గవ తరగతి నుండే మ్యాథ్స్ లో ఎన్నో అద్భుతమైన విషయాలు కనిపెట్టడం జరిగింది. శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ (1887డిశంబర్ 22 -1920ఏప్రిల్ 26)బ్రిటిష్ పరిపాలన కాలంలో భాతదేశానికి చెందిన గణితశాస్త్రవేత, ప్రపంచప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు అప్పట్లో ఇక ఎప్పటికి పరిష్కారం కావు అనుకున్నవి కూడా పరిష్కరించిన అపర గణిత మేధా సంపన్నుడు, మహా జ్ఞాన సంపన్నుడు,ఈయన పరిశోధన ప్రవృత్తి అంతా కూడా ఏకాంతంగా ఎక్కువగా కొనసాగింది, శ్రీనివాస రామానుజన్ అయ్యాంగారు పరిశోధనలో అప్పట్లో ప్రముఖ గణితశాస్త్రవేత్త లకు దగ్గరవ్వాలను కున్న ప్రయత్నములు విఫలమైన్నాయి, అయిన పట్టు విడువకుండా కఠోర శ్రమతో తన పరిశోధనలు వినేవారికోసం వెతుకులాట మొదలుపెట్టడం జరిగింది ఆ ప్రయత్నంలో భాగంగా 1913 అయన ఇంగ్లాడ్ కేంబ్రిడ్జి విశ్వావిద్యాలయంలో పనిచేసే జి హెచ్. హార్డీ అనే గణితశాస్త్ర పరిశోధన నిపుణుడు ని ఉత్తరాల ద్వారా ప్రయత్నాలు కొనసాగించాడు, అయ్యాంగారి పరిశోధనలు చదివి ముగ్ధుడయ్యాడు,కేంబ్రిడ్జ్ విశ్వావిద్యాలయానికి ఆహ్వానించాడు తను ప్రతి పాదించిన కొన్ని సిద్ధాంతాలు నన్ను ఆశ్చర్యానికి గురిచేసాయి. ఇలాంటి మహానుభావుడి కన్నది మన భారతదేశం. ఇంకా అయ్యాంగారి గురించి చెపుకుంటాపొతే గణితంలో ఎన్నో పరిశోధనలు ఉన్నాయి, మహానుభావులు చాలావరకు తక్కువ వయస్సు లో ఎక్కువగా సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేసారు.

ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డులో ఉన్న బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ ఐఐటి ఒలింపియాడ్ స్కూల్ లో గణిత దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్ రావు మాట్లాడుతూ, గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకం అన్నారు. విద్యార్థులు గణితం పట్ల భయం వీడి, ఇష్టంతో నేర్చుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని సూచించారు. గణితం కేవలం సబ్జెక్టు మాత్రమే కాదని, అది మన దైనందిన జీవితంలో ఒక భాగమని ఆయన తెలిపారు. సంస్థ డైరెక్టర్ జి. బాల భాస్కర్ రావు మాట్లాడుతూ, విద్యార్థులలో తార్కిక ఆలోచనా శక్తిని పెంపొందించడంలో గణితం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే గణిత సూత్రాలపై పట్టు సాధించాలని కోరారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ గణిత నమూనాలు పజిల్స్ మరియు మ్యాథ్స్ యాక్టివిటీలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ ప్రయోగాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నరేంద్ర బాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాఠశాలకు టివి, కంప్యూటర్లు పంపిణి

విశాలాంధ్ర -రాపూరు:బొజ్జన పల్లి పంచాయతీ పరిధి లోని పోస్టల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్టు యూనిట్ రాపూరు.రామ్ కి ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో బొజ్జా పల్లి పాఠ శాలకు పాఠశాలలో డిజిటల్ క్లాసు లకు 72 ఇంచి టి వి మరియురేండు కంప్యూటర్లు రామ్ కి ఫౌండేషన్ వారి అర్థిక సహాయంతో ప్రెసి డెంట్ ఎం.వి రామిరెడ్డి అందజెసా రు. మరియు బొజ్జనపల్లి పల్లి పంచా యతీ లోని వీరాయ పాలెం గ్రామం లోని ఎస్ సి కాలని వాసులు వర్షం వస్తే కాలువ దాటేందుకు పడె బాధ లను గ్రహించిన రామ్ కిఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎం.వి. రామిరెడ్డి వంతెన నిర్మించి 22డిసెంబర్ 2025 తేదీ సోమవారం రామ్ కి ఫౌండేషన్ ఎం.వి.రామి రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాని కి సహాయ సహకారాలు అందించినటువంటి వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, మరియు మండల అధ్యక్షులు చెన్ను అశోక్ రెడ్డికి ధన్యవాద ములు తెలియ జెసారు ఈ కార్యక్రమా నికి హాజరైన రామ్ కి ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎం.వి.రామ్ రెడ్డి ప్రాజెక్ట్ మేనేజరు పి బ్రహ్మా య్య హెచ్ ఆర్ హెడ్ ఆళ్ళ అమర్నాద్ రెడ్డి ఆఫీసు సిబ్బంది, వీరాయిపాలెం, బొజ్జన పల్లి పల్లి గ్రామప్రజలు పాల్గొనడం జరిగింది

పల్స్ పోలియో రెండవ రోజు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో రెండవ రోజు సోమవారం తేదీ న నిర్వహించిన ఇంటింటి పల్స్ పోలియో కార్యక్రమంలో వైద్య ఆరోగ్య మరియు అంగనవాడి సిబ్బంది 5,03,741 గృహాలను సందర్శించి 4,461 మంది ఐదు సంవత్స రంలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడమైనది. రెండవ రోజు సాధించిన ప్రగతి 1.51శాతమని మరియు మొదటి, రెండవ రోజు కలిపి 97.63% మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి సుజాత తెలియజేస్తున్నారు

అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి..!

జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయంకేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఇఓ ఓబులమ్మ, డి.ఆర్.డి.ఏ. పి.డి. జి.రాజ్యలక్ష్మి ఎంప్లాయిమెంట్ మరియు టూరిజం శాఖ అధికారి సురేష్, డిప్యూటీ కలెక్టర్లు వెంకటపతి, శిరీష, రంగస్వామి మరియు ఎస్.ఎస్.ఏ.పిఓ. ప్రేమంత్ కుమార్, మెప్మా పిడి కిరణ్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధవటం-ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలోనే కొనసాగాలనే డిమాండ్

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలోనే కొనసాగించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమంలో భాగంగా, నిర్వహించిన భారీ ర్యాలీకి సంఘీభావం తెలిపిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గారు, ఈరోజు స్థానిక నాయకులు, జేఏసీ ప్రతినిధులు మరియు ప్రజలతో కలిసి కడప జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, సిద్ధవటం-ఒంటిమిట్ట మండలాలు భౌగోళికంగా, పరిపాలనా పరంగా కడప జిల్లాతోనే అనుసంధానమై ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ మండలాలను ఇతర జిల్లాల్లోకి మార్చడం వల్ల ప్రజలకు అనవసర ఇబ్బందులు ఎదురవుతాయని, దైనందిన అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు.ప్రజల ఆకాంక్షలు, వాస్తవ పరిస్థితులు, పరిపాలనా సౌలభ్యాలను గౌరవిస్తూ ఈ మండలాలు కడప జిల్లాలోనే కొనసాగించేలా ప్రభుత్వం స్థాయిలో సానుకూల నిర్ణయం రావాల్సిన అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల న్యాయమైన డిమాండ్‌కు న్యాయం జరిగే వరకు పార్టీ తరఫున అవసరమైన ప్రతినిధిత్వం కొనసాగిస్తామని శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కలిసిన మండల నాయకులు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో అభివృద్ధిని త్వరితగతిన పూర్తి చేయాలని గతంలో ఆలయ ఫిట్ పర్సన్ గా బాధ్యతలను చేపట్టి ఆలయ అభివృద్ధి పనులు కొంతకాలం నుండి ఆగడంతో ఆ పనులను తిరిగి రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ దృష్టికి పనులు జరిగే విధంగా చూడాలని ఇటీవల జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శంకర్ బాలాజీని బ్రహ్మంగారిమఠం తెలుగుదేశం పార్టీ యువ నేత కానాల మల్లికార్జున రెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు, పూజ శివ యాదవ్ జిల్లా దేవదాయ శాఖ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో శాలువలతో సత్కరించారు. అనంతరం వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెరుగు నాగేంద్ర. పట్టాల శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఉపాధి పథకాన్ని తిరస్కరించాలి

జిల్లా కలెక్టర్ కు కాంగ్రెస్ పార్టీ వినతి పత్రం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కేంద్రంలోని మత విద్వేష ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉపాధి కరువు చేసేందుకు తీసుకువచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ' పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరస్కరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' ను అమలు చేసే విధంగా కొత్త పథకాన్ని తిరస్కరించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కొత్త పథకాన్ని రాష్ట్రంలో పూర్తిగా నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం లో కేంద్రంలో భాగస్వామ్యైన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర విశాల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కొత్త ఉపాధి చట్టాన్ని తిరస్కరించాలని పునరుద్ఘాటించారు. లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆందోళ నలు చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయూన రహమతుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు హమీద్ , మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శులు కమల్ భాష, రఫీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసరెడ్డి

4 రోజుల్లోనే ప్రభుత్వ పాఠశాలకు కొత్త కళ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పజలకు, విద్యార్థులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో తెలుగుదేశం నాయకులు పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి , కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి ఎప్పుడూ ముందుంటారు అనడానికి ఈ ఘటనే నిదర్శనం. ఇటీవల మన కడప - స్వచ్ఛ కడప కార్యక్రమంలో భాగంగా కడప నగరం 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ (ఆర్ట్స్ కాలేజ్ ఎదురుగా) లోని ఎం పి పి స్కూల్ ను సందర్శించినప్పుడు, పాఠశాల పరిస్థితి సరిగా లేకపోవడాన్ని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ విప్ రెడ్డెప్పగారి మాధవి గమనించారు. పాఠశాలను బాగు చేస్తామని ఆరోజే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కేవలం 4 రోజుల్లోనే పాఠశాలకు రంగులు వేయించి, సుందరంగా తీర్చిదిద్దారు. సోమవారం ఆ పాఠశాలను శ్రీనివాసరెడ్డి , మాధవి సందర్శించి, జరిగిన పనులను పరిశీలించారు. పాఠశాల కొత్త రూపు సంతరించుకోవడం పట్ల విద్యార్థులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంచి, వారు మంచి విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆశీర్వదించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని శ్రీనివాసరెడ్డి , మాధవి తెలియజేశారు.

ఆధునిక విద్యలో ప్రాచీన విజ్ఞానం "వేదిక్ మాథెమాటిక్స్"

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్థానిక అక్కాయపల్లె సాయిబాబా పాఠశాల యందు "వేదిక్ మాథెమాటిక్స్" యందు ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పాఠశాల సి.ఇ.వో మరియు స్థానిక కార్పొరేటర్ "యం.వి. శ్రీదేవి " మెడల్స్ ను అందజేశారు. ఈ సంధర్భముగా శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులలో గణితంపై ఆసక్తిని పెంచేందుకు ఈ "వేదిక్ మాథెమాటిక్స్" ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ గణిత విధానము ద్వారా తక్కువ సమయములో లెక్కలు (కాలిక్యులేషన్స్) సులభముగా పరిష్కరించే సామర్థ్యాన్ని పెపొందించడం మరియు పరీక్ష సమయములో సమయాన్ని ఆదా చేయడమే కాకుండా, గణితం పై ఉన్న భయాన్ని కూడా పోగొట్టి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరముగా ఉంటుందని తెలిపారు. పాఠశాలలో "వేదిక్ మాథెమాటిక్స్" అందుకోసమే ప్రవేశపెట్టామని, ఇందులో ప్రతిభ కనబరచిన విద్యార్థులందరికీ మెడల్స్ ను అందజేసి వారిని అభినందిస్తున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరంతరాయ విద్యుత్ సరఫరా ప్రభుత్వ ధ్యేయం..!

"కరంటోళ్ల జనబాట" పోస్టర్లు, ఆన్‌లైన్ పోర్టల్‌ను ఆవిష్కరణ:జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నిరంతరాయ విద్యుత్ సరఫరాను ప్రజలకు అందించడమే లక్ష్యంగా.. విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీదర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో "కరంటోళ్ల జనబాట" అనే వినూత్న కార్యక్రమానికి సంబంధించి విద్యుత్ శాఖ వారు ప్రచురించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆవిష్కరించి, ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కారమే ధ్యేయంగా.. కడప జిల్లాలో వినూత్నంగా "కరంటోళ్ల జనబాట" అనే కార్యక్రమానికి విద్యుత్ శాఖ వారు శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. విద్యుత్ వినియోగదారులకు గరిష్ట స్థాయిలో సేవలు అందించడమే ఈ పోర్టల్ ప్రధాన లక్ష్యమన్నారు. సంస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని, సంతృప్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశాలను ఆయన తెలియజేస్తూ.. ప్రతి మంగళ, శుక్రవారాల్లో విద్యుత్ శాఖ అధికారులు నేరుగా గ్రామాలు, వాడలు మరియు హాబిటేషన్లను క్షేత్రస్థాయి పర్యటనల చేసి సందర్శిస్తారన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ లైన్లు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు మరియు ఇతర విద్యుత్ వ్యవస్థ లోపాలను అధికారులు స్వయంగా గుర్తిస్తారు. అంతేకాకుండా అధికారులు గ్రామస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి విద్యుత్ సమస్యలను తెలుసుకొని పరిశీలిస్తారన్నారు. క్షేత్ర స్థాయిలో గుర్తించిన సమస్యలను వెంటనే "కరంటోళ్ల జనబాట" ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపడతారన్నారు. విద్యుత్ శాఖవారు చేపట్టిన ఈ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

"ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి:ఎస్పీ

విశాలాంధ్ర-కడప : వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 127 ఫిర్యాదులు పీజీఆర్ఎస్‌కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

వైభవంగా శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం

గోవిందనామస్మరణంలతో ఆర్మోగిన శివాలయ ప్రాంగణం

విశాలాంధ్ర - సుండుపల్లె : వేద పండితులు అర్చక స్వాముల మంత్రోచ్చారణలు మంగళవాయిద్యాల భక్తుల గోవింద నామస్మరణల మధ్య శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీనివాసుని కళ్యాణం మండల కేంద్రంలోని విరూపాక్షాలయంలో కన్నుల పండుగగా జరిగింది.తిరుపతి తిరుమల పాదయాత్రలో భాగంగా ప్రతి సంవత్సరం కలియుగ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని గోవింద మాలధారణ భక్తుల ఆనవాయితీగా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. అదేవిధంగా సోమవారం శివాలయ ప్రాంగణంలో శ్రీనివాసుని కళ్యాణం సుండుపల్లె వినాయక నగర్ కు చెందిన తాపీమేస్త్రి సంద్యాల వెంకటరమణ కుటుంబ సభ్యులు కలియుగ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా పురవీధులలో రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో ఎల్ఈడి కాంతులతో,కళ్యాణాన్ని వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేసి లైవ్ టెలికాస్ట్ చేయడమే ఈ ఏడాది ప్రత్యేకతగా చెప్పాలి.ఆలయ ప్రాంగణం మొత్తం పందిళ్లు,ఆలయ ముఖ ద్వారాన్ని యంతో సుందరంగా ఉత్సవ శోభను తలపించేవిదంగా ఏర్పాటు చేసి కళ్యాణ వేదికపై శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాసునికి వేద పండితులు సాంప్రదాయ బద్దంగా జీలకర బెల్లం,కంకణ ధారణ, అమ్మవార్లకు మంగళ సూత్రాల ధారణ వంటి వాటితో కళ్యాణక్రతువు నిర్వహించారు.కళ్యాణం అద్యంతం భక్తుల గోవింద నామ స్మరణలతో శివాలయ ప్రాంగానం మారు మ్రోగింది.కళ్యాణో త్సవానికి 3000 మంది పైగా భక్తులు హాజరై కళ్యాణాన్ని తిలగించారు. సుండుపల్లె మండల వాసులే కాకుండా పీలేరు,తిరుపతి, వీరబల్లే,సంబేపల్లె,రాయచోటి ప్రాంతాల వాసులు హాజరై కనుల విందుగా వీక్షించారు. ఇందులో భాగంగా హెూమం నిర్వహించారు.స్వామి అమ్మవార్ల కళ్యాణంలో భాగంగా సోమవారం ఉదయం పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వార్లకు అభిషేకపూజలు నిర్వహించారు.కళ్యాణంలో భాగంగా మహిళలచే అమ్మవారికి కుంకుమార్చన చేయించారు.శ్రీనివాసుని కళ్యాణానికి వచ్చిన భక్తులకు సుండుపల్లెకు చెందిన కొండారెడ్డి వెంకటేష్ కుటుంబ సభ్యులు కమనీయమైన విందు భోజనం ఏర్పాటు చేశారు.తీపు పదార్థాలతో పాటు వివిధ రకాల వంటలను చేయించి భక్తులకు వడ్డించారు.నిర్వాహకులు ధర్మరాజు,రెడ్డయ్య రాజు, వెంకటరమణ,భాస్కర, చంద్రమౌళి,శ్రీనివాస్ రెడ్డి,రెడ్డప్ప, ప్రసాద్, ఈశ్వరయ్య, దొరస్వామి నాయుడు,గోవింద మాల ధారణ భక్తులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతుల్లో కొనసాగించాలి: సిపిఐ

విశాలాంధ్ర - రాయచోటి : రాయచోటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడానికి వ్యతిరేకిస్తున్నామని కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైందని పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన చట్టాన్ని రద్దుచేసి వి బి జి రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్లో ఆమోదించిందని ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగిందేమీ లేదని సగటు వేతనం 240 కి తగ్గించిందని గత యూపీఏ ప్రభుత్వంలో చట్టాన్ని తెచ్చినప్పుడు కేంద్రం 90% నిధులు రాష్ట్రాలు 10% నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే మోడీ ప్రభుత్వం రాష్ట్రాలు మీద భారం పెంచే విధంగా అడుగులు వేస్తుందని ఈ చట్టాన్ని ప్రజల ముందు బయట పెట్టకుండా ప్రజలు మేధావులు పౌర సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదం తెలిపారని కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, అనంతరం తాసిల్దార్ నరసింహ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి కోటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కే ఓబులేసు, సురేంద్ర, ఆంజనేయులు, వరదయ్య తదితరులు పాల్గొన్నారు.

కలసి పనిచేస్తాం- టిడిపిని బలోపేతం చేస్తాం

విశాలాంధ్ర - రాయచోటి : రాష్ట్రంలోనే ఆదర్శంగా, కంచుకోటగా నిలబెట్టడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని రాజంపేట పార్లమెంటు నూతన ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ స్పష్టం చేశారు.సోమవారం రాయచోటిలో రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులను దుశ్శాలువతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.అనంతరం ప్రసాద్ బాబు మరియు పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటులో తెలుగుదేశం పార్టీని కంచుకోటగా మలిచి, పార్టీ అధిష్టానం తమపై ఉంచిన నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటామని అన్నారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు పార్టీ అధిష్టానాన్ని సంప్రదించి, వారి మార్గదర్శకత్వంలో పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రాజంపేట పార్లమెంటులో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడమే తమ ప్రధాన కర్తవ్యమని సుగవాసి ప్రసాద్ ,పఠాన్ ఖాదర్ ఖాన్ తెలిపారు.

ఉచిత గ్యాస్ ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని నీలకంఠరావుపేట లో సోమవారం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్ రెడ్డి ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచిత గ్యాస్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోరాష్ట్రంలో ఏ ఒక మహిళ కట్టెల పొగతో బాధ పడకూడదు అని ఉద్దేశంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా అర్హులైన ప్రతి మహిళ ఇంటికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇస్తున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ లు అందిస్తున్నారు మహిళలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఉచిత గ్యాస్ కనెక్షన్ మూడు సిలిండర్లు ఉచితబస్సు ప్రయాణం హామీలను నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి అండదండలుగా నిలవాలన్నారు ఈ కార్యక్రమంలో నీలకంఠ రావు పేట ఉప సర్పంచ్ మహమ్మద్ భాషా టిడిపి నాయకులు దేవదర్శన్ రెడ్డి రామకృష్ణ గౌడ్ చెన్న కృష్ణారెడ్డిఅజం పెంచల్ రెడ్డి భాష వల్లి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53 వ జన్మదినోత్సవ వేడుకలు విజయవంతం కావడానికి అహర్నిశలు కృషి చేసిన సహకరించిన కార్యకర్తలకు, నాయకులకు అబిమానులకు రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి అబిమానాన్ని చాటుకున్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవైనా లోపాలు ఉంటే సమన్వయంతో సరిదిద్దుకుని అందరం కలిసికట్టుగా పని చేసి జగన్ ఆశయాన్ని నెరవేర్దావన్నారు.మీ అందరి కృషితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యకర్తలకు అందరికీ అందుబాటులో ఉంటానన్నారు.ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దా బాబుల్ రెడ్డి, వైయస్ అన్వర్ భాష, సిహెచ్ రమేష్ బాబు,నందా బాల,ఇనమాల మహేష్, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, వత్తలూరు సాయికిషోర్ రెడ్డి,రాజా గని కొరముట్ల చంద్రశేఖర్,దామర్ల శిద్దయ్య, డివి రమణ,కుంబా రమణ,దమ్ము రఘు, గునిశెట్టి రమేష్, సుంకేసుల రఫీ,షఫీ, లక్ష్మినారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన ఏపీ ఎన్జీజీఓ'స్ నాయకులు

విశాలాంధ్ర -రాయచోటి : రాయచోటి నందు గల మంత్రి క్యాంప్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కడప జిల్లా అధ్యక్షులు .శ్రీనివాసులు , రాష్ట్ర ఉపాధ్యక్షులు కా. వై. ప్రసాద్ యాదవ్,కడప జిల్లా కార్యదర్శి నిత్యపూజయ్య ని నూతనముగా ఎన్నికైన అన్నమయ్య జిల్లా అధ్యక్షులు యం.వేణుగోపాల్ రెడ్డి , కార్యదర్శి జె శ్రీనివాసన్, కోశాధికారి నాగేశ్వర రావు కార్యవర్గ సభ్యులు మహాదేవ,, గణేష్, ధీరజ్, సిద్దయ్య, హరి ప్రసాద్, సందీప్ కుమార్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రాయచోటి తాలూకా కోశాధికారి బి.దేవేంద్ర తదితరులు పాల్గొని గజమాల తో ఘనంగా సత్కరించడమైనది.

అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర -మైలవరం :కడప జిల్లా టిడిపి అధ్యక్షునిగా భూపేష్ రెడ్డి పేరును అధికారకంగా ప్రకటించిన తర్వాత మొదటిసారిగా జిల్లాకు వస్తున్న భూపేష్ కు సోమవారం సాయంత్రం జిల్లా సరిహద్దు యైన పెద్దముడియం మండలం సుద్దపల్లె గ్రామం వద్ద జిల్లాలోని తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. క్రేన్ సహాయంతో భూపేష్కు గజమాలవేసి బాణసంచ పేలిస్తూ ఘనంగా పూలు చల్లుతూ స్వాగతం పలికి అభినందనలతో ముంచేశారు.ఈ సందర్భంగా తెలుగు తమ్ములను ఉద్దేశించి భూపేష్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షునిగా నియమించడంతో తన బాధ్యత మరింత పెరిగిందని

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలో గ్రామ పంచాయతీ వారిగా గ్రామప్రజల సమస్యలపై నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అధికారి రామచంద్రారెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులతో మండల స్థాయి అధికారులతో సమావేశం ఉంటుందని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వీరనారాయణరెడ్డి జడ్పిటిసి సభ్యులు, మరియు జిల్లా పరిషత్ చైర్మన్ ముత్యాల రామ గోవిందా రెడ్డి, మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ హాజరవుతారని వారు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచులు ఎంపిటిసి సభ్యులు కోఆప్షన్ సభ్యులు తప్పనిసరి హాజరు గ్రామస్థాయి అధికారులు హాజరు కావాలన్నారు.

ఉర్దూ విద్యా అభివృద్ధికి సహకరిస్తాం

- ముక్కా వరలక్ష్మి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ముస్లిం ఉర్దూ విద్యా అభివృద్ధికి సహకరిస్తాం అని కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి జగడంపల్లి ముస్లింలకు భరోసా ఇచ్చారు.ప్రస్తుతం జగడంపల్లి లో ఉన్న ఉర్దూ స్కూల్ బాలికలకు సరిపోవడం లేదు, అదనంగా మరో గది కావాలని స్థానిక ముస్లిం నాయకులు కార్యకర్తలు వరలక్ష్మి దృష్టికి తీసుకుపోవడంతో తక్షణం స్పందించి ముక్కా ఫౌండేషన్ ద్వారా అదనపు గది నిర్మిస్తామని హామీ ఇచ్చారు.అ హామీ మేరకు సోమవారం ఉదయం జగడంపల్లి లోని ఉర్దూ స్కూల్ భవనంపైన అదనపు గది నిర్మాణం కొరకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లిం పిల్లలు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు.మతాలకు అతీతంగా విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధికి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ కట్టుబడి ఉందన్నారు.ముస్లిం మహిళలు వరలక్ష్మి ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ డిసిఎంఎస్ చైర్మెన్ యర్రగుండ్ల జయప్రకాష్, క్లస్టర్ ఇంఛార్జి మైనార్టీ నాయకులు మౌలా పఠాన్,లాల్ బాష, సయ్యద్ మెహతాజ్ బేగం, జిక్రీ, జుబైర్,మస్తాన్, ఆరిఫుల్లా,ఫజుల్, గులామ్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ దృష్టికి మండల సమస్యలు

శాసనసభ్యులు పుట్టా



విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారిమఠం మండల సమస్యలను మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ముఖ్యమంత్రి తనయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. బ్రహ్మంగారిమఠం మండలంలోని భూ అక్రమణలు అరికట్టే విధంగా భూ సర్వే కార్యక్రమాన్ని అధికారుల ద్వారా సర్వే చేయించాలని భూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మండలానికి మంజూరైన నవోదయ పాఠశాలల నిర్మాణంపై మండలంలో అధికంగా పేదలు ఉన్నారని పేదల భూ పంపిణీ పై త్వరలో అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని అసైన్మెంట్ కమిటీ ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి భూమిని పంపిణీ చేసే విధంగా చూడాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వీలైనంతవరకు సమస్యలను పరిష్కరిస్తామని త్వరలో భూ సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. అదే విధంగా పాఠశాల పైన కూడా ప్రత్యేకంగా దృష్టి పెడతామని మైదుకూరు పాఠశాలలో ఏదైనా వసతులు కల్పించాలని బ్రహ్మంగారిమఠం నవోదయ పాఠశాల పూర్తిచేసి పేద విద్యార్థులకు చదువు అందించే విధంగా చూడాలన్నారు. అదేవిధంగా బ్రహ్మంగారిమఠం అన్ని విధాల అభివృద్ధికి కృషి చేయాలని వారు తెలిపారు. సమస్యలన్నీ త్వరితగతిన పూర్తిచేసే విధంగా చూస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రత్యేకంగా అభినందనలు శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ తెలియజేశారు.

ఎంపీని కలిసిన మేయర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్ కడప ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసి సత్కరించారు పులివెందుల లోని వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్ మేయర్ గా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి , కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు బాలస్వామి రెడ్డి, సుబ్బరాయుడు ,శంషీర్, చాక్లెట్ గౌస్, నాయకులు పవర్ అల్తాఫ్, రెడ్డయ్య,వాసు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. వైఎస్ఆర్సిపి పులివెందుల నాయకుడు ప్రతాప్ రెడ్డి మేయర్ ని ,డిప్యూటీ మేయర్ , కార్పొరేటర్లు, ఇంచార్జి లు నాయకులను సన్మానించారు.

జూనియర్ జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన లక్ష్మీ

విశాలాంధ్ర-వి.కోట: జూనియర్ జాతీయ స్థాయి ఖోఖో పోటిలకు జి.లక్ష్మీ ఎంపికైంది. మండలంలోని పాముగానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న జి. లక్ష్మీ ఈ నెల 19, 20, 21 తేదీలలో ప్రకాశం జిల్లా జే పొంగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ ఖో ఖో పోటీలలో చిత్తూరు జిల్లా జట్టు తరపున ఆడి ప్రథమ స్థానంలో నిలిచారు. ఆ జట్టులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జి. లక్ష్మీ ని జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ తెలిపారు. ఈ నెల 31 నుంచి జనవరి 4 వ తేదీ వరకు బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి పోటీ లలో మన రాష్ట్ర ఖో ఖో జట్టు తరపున లక్ష్మి ఆడతుందన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి కి తర్ఫీదు ఇచ్చిన పి. డి. ఏ హరిప్రసాద్ ను ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు అభినందించారు.

28న శ్రీ శ్రీనివాస రామానుజన్ గణిత ప్రతిభా పరీక్ష

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని తిరుపతిలోని విశ్వం సైనిక్ నవోదయ పోటీ పరీక్షల కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం "శ్రీ శ్రీనివాస రామానుజన్ మాథమెటిక్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్" నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ గణిత ప్రతిభా పరీక్షకు సంబంధించిన సమాచార పత్రికను స్థానిక వరదరాజనగర్‌లోని విశ్వం స్కూల్‌లో విశ్వం విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి తో పాటు అప్పుస్మా నాయకులు బీ. రవీంద్ర రెడ్డి, డి.జి. రఘు నారాయణ రావు, ఎస్.ఎం. బాషా, టి. రామకృష్ణ రెడ్డి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వచందన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడం, గణితంపై ఆసక్తిని పెంపొందించడం, ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడమే ఈ పరీక్ష ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ గణిత ప్రతిభా పరీక్షను డిసెంబర్ 28న విశ్వం టాలెంట్ స్కూల్, వరదరాజనగర్, కే.టి. రోడ్ మరియు విశ్వం హై స్కూల్, జీవకోన పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అర్హులు అని పేర్కొన్నారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తరగతి వారీగా ప్రథమ బహుమతి రూ.15,000/-, ద్వితీయ బహుమతి రూ.10,000/- మరియు తృతీయ బహుమతి రూ.5,000/-తో పాటు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు 8688888802, 9177726256 నంబర్లకు వాట్సాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

గూడూరు - గిద్దలూరు రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు - గిద్దలూరు రోడ్డుకు మరమ్మతులు చేయండి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2014వ సంవత్సరం ముందు వేసిన రోడ్డును మరమ్మత్తు పనులు చేయకుండా ఇప్పటి వరకు ఆ ప్రాంతంలో ఉన్న 15 గ్రామాలు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ప్రతి రోజు దాదాపు 7 వేల మందికి పైగా ఈ రోడ్డులో రాకపోకలు సాగిస్తుంటారు. విద్యార్థులు, ఉద్యోగులు, కర్షకులు, కార్మికులు, రైతులు రాకపోకలు సాగించలేక నానావస్థలు పడుతున్నారన్నారు. ఎంతోమంది ఈ రహదారిలో ప్రయాణించడం వలన నడుము విరిగి, కాళ్ళు చేతులు విరిగి ఆసుపత్రులపాలైనారు. నిండు గర్భిణులు సైతం చాలా మంది ఇబ్బందిన పడిన పరిస్థితి, మనం ప్రజలకు మేలు చేసే విధంగా రోడ్డు, రవాణా సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని మరచినట్లున్నారాని ఎద్దేవా చేశారు. వాహనం కొనేటప్పుడు అన్ని టాక్సు కట్టించుకుంటూ ప్రభుత్వమే ప్రజలకు రోడ్డు వసతి కల్పించలేకపోవడం దుర్మార్గం అని తెలిపారు. 05.05.2025న గూడూరు సబ్-కలెక్టర్ కి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ర.భ.) వారికి అర్జీ సమర్పించి రోడ్డు బాగుచేయాలని కోరగా వారు 4 కోట్ల 50 లక్షల రూపాయలతో రోడ్డు మరమ్మతు పనులు చేసినట్లుగా మాకు చెప్పడం జరిగిందన్నారు. వెంటనే గూడూరు నుండి గిద్దలూరు రోడ్డుకు మరమ్మతు పనులు ప్రారంభించకుంటే కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత పదేళ్ల పైగా మరమ్మతు పనులు చేపట్టకపోవడానికి అధికారుల నిర్లక్ష వైఖరే కారణమని భావించాల్సి ఉందన్నారు.. గత వై.సి.పి. ప్రభుత్వం నేడు తెలుగుదేశం ప్రభుత్వం రెండు మీ రోడ్డును బాగుచేస్తామని చెప్పి ఓట్లు దండుకోవడం తప్ప ఎటువంటి మరమ్మత్తులు పనులు చేయకపోగా, డబుల్ రోడ్డు మంజూరు అయినదని చెప్పి కాలయాపన చేస్తున్నారన్నారు. దీనిపై వెంటనే చర్యలు చేపట్టి వెంటనే సదరు రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రామకృష్ణ , సుబ్బరాజు, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

రొమ్మల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత హెల్మెట్లు పంపిణీ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలో భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో తనపల్లిలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గత కొద్ది రోజులుగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ అమలు చేస్తున్న నో హెల్మెట్ నో పెట్రోల్ అనే వినూత్న కార్యక్రమానికి ఇది కొనసాగింపుగా నిలిచింది. ఇదే క్రమంలో ఇండియన్ ఆయిల్ తిరుపతి డివిజన్ ఆధ్వర్యంలో వేర్ హెల్మెట్ సేవ్ లైవ్స్ అనే గొప్ప క్యాంపెయిన్‌ను నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. ఈ కార్యక్రమానికి మద్దతుగా, అలాగే పోలీస్ శాఖ ప్రయత్నాలకు స్పూర్తిగా నిలుస్తూ రొమ్మల ఫౌండేషన్ తరపున సోమవారం హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రొమ్మల ఫౌండేషన్ ఛైర్మన్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రొమ్మల ఫౌండేషన్ గతంలో కూడా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిందని, భవిష్యత్తులోనూ ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. హెల్మెట్ ధరించడం మన ప్రాణాల రక్షణకే కాకుండా, మన కుటుంబాల భద్రతకు, మనపై వారు పెట్టుకున్న నమ్మకాలు, ఆశలు నెరవేర్చడానికి ఎంతో అవసరమని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి పౌరుడి బాధ్యత ఎంతో ముఖ్యమని తెలియజేస్తూ, అందరూ విధిగా హెల్మెట్ ధరించాలని కోరారు. చివరగా ఈ కార్యక్రమానికి సహకరించిన అందరికీ నిర్వాహకులు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఖోఖోలో బంగారుపాళ్యం విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర-బంగారుపాళ్యం: ప్రకాశం జిల్లాలో ఇటీవల జరిగిన అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో బంగారుపాళ్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో చిత్తూరు జిల్లా జట్టు రాష్ట్ర విజేతగా నిలిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. కీలక పాత్ర పోషించిన క్రీడాకారిణులు: జట్టు విజయంలో బంగారుపాళ్యం పాఠశాలకు చెందిన క్రీడాకారిణులు దీప్తి, ఉమేరా, జయశ్రీ, మరియు కావ్య అత్యుత్తమ ప్రదర్శనతో కీలక పాత్ర పోషించారని హెచ్.ఎం రాజేంద్రన్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో రాణించిన వీరు త్వరలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థినులను జాతీయ స్థాయికి చేర్చేలా నిరంతరం కృషి చేసి, తర్ఫీదునిచ్చిన ఫిజికల్ డైరెక్టర్ మధుబాబును పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు గిరిజ, సరస్వతి పాఠశాల సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

జనవాణితో సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నందు నియోజవర్గ ఇన్చార్జ్ చిన్న రాయల్ పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్ రాయల్ కుమార్ శ్రీనివాసులు జన వాణి కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద మొత్తంలో ప్రజలు మండలంలోని అనేక గ్రామాల నుండి తరలివచ్చి వారి వారి సమస్యలను జనవాని ద్వారా జనసేన నేతలకు వివరించడం జరిగింది ఈ సమస్యల పరిష్కారం కోసం జనసేన నేతలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. పట్టణంలోని సుభారాం డిగ్రీ కళాశాల ఆవరణం నందు మినీ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలని క్రీడాకారులు జనసేన నేతలకు విన్నవించుకోవడం జరిగింది. సంబంధిత శాఖ వారి దృష్టికి తీసుకుని వెళ్లి మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తామని క్రీడాకారులకు జనసేన నేతలు హామీ ఇవ్వడం జరిగింది.

రికార్డు స్థాయిలో చేపల చెరువుల వేలం

విశాలాంధ్ర బైరెడ్డిపల్లి బైరెడ్డిపల్లి మండలం గొల్ల చీమలపల్లి ఆలపల్లి పంచాయతీలలోని చెరువులకు సోమవారం వేలం వేయడం జరిగినది ఈ సంవత్సరానికి గాను ఈ చెరువులలో చాపలు పట్టుకోవడానికి వీలుగా ప్రతి సంవత్సరం వేలం వేయడం జరుగుతున్నది . ఆలపల్లికి చెందిన నాలుగు చెరువులకు గాను 46.000 ఆలయం రాగా, గొల్ల చీమలపల్లి చెరువులకు లక్ష 84000 ఆదాయం వచ్చింది. గుల్లొచ్చి మన పల్లెలో గతంలో ఒక చెరువు 41000/- కి వేలంపాడగా ఈ సంవత్సరం గణనీయంగా పెరిగి రూ.1,50,000 వేలంలో వెళ్ళినది ఈ వేలం పాట కార్యక్రమాన్ని బైరెడ్డిపల్లి మండల డిప్యూటీ ఎంపీడీవో నాగార్జున రెడ్డి పర్యవేక్షించారు.

ఉపాధి హామీ పేరు మార్పు పేదల పొట్టకొట్టే చర్య

గాడ్సే వారసుల మెప్పు కోసమే గాంధీ పేరు తొలగింపు

తిరుపతి ఆర్‌డిఓ కార్యాలయం వద్ద వామపక్ష పార్టీల నిరసన

విశాలాంధ్ర-తిరుపతి: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చడం పేదల పొట్ట కొట్టడమే కేంద్ర ప్రభుత్వం ఉద్దేశమని సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి సీపీఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజు విమర్శించారు. సోమవారం 10 వామపక్ష పార్టీల పిలుపులో భాగంగా తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట సిపిఐ సిపిఎం ధర్నాను నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి పి మురళి వి నాగరాజు వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)గా మార్చే బిల్లును కేంద్ర ప్రభుత్వం నిర్ణయించటాన్ని పూర్తిగా తప్పు పట్టారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా, దాని ఆత్మను, అమలు విధానాన్ని మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని పేర్కొన్నారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడం వంటి గొప్ప లక్ష్యాలతో ప్రవేశపెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు ఆరోపించారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని పేర్కొన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువలపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తున్నదని ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతున్నదని పేర్కొన్నారు. చట్టం ప్రకారం ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి వంద రోజుల ఉపాధి కల్పించాల్సి ఉన్నప్పటికీ, బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఏ ఏడాదిలోనూ 42 రోజుల కన్నా ఎక్కువ పని దినాలు కల్పించలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులతో, బాధ్యతాయుతంగా కేంద్ర ప్రభుత్వమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ నగర కార్యదర్శి జె విశ్వనాథ్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జయ చంద్ర ,వేణు , సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి కె పద్మనాభరెడ్డి కే వై రాజా ఎన్ శివ వివిధ ప్రజా సంఘాల నాయకులు ఎం రామకృష్ణ, అల్లబక్షు, అలివేలు లక్ష్మీ, సాయి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఆర్ పేటలో అపోలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

తొలిరోజు గ్రామంలో విస్తృతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

విశాలాంధ్ర-చిత్తూరు: గ్రామీణాభివృద్ధి, పరిశుభ్రత లక్ష్యంగా ది అపోలో యూనివర్సిటీకి చెందిన జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్.) యూనిట్ - 2 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం సోమవారం చిత్తూరు మండలంలోని ఎన్ఆర్ పేట గ్రామంలో ప్రారంభమైంది. డిసెంబర్ 22 నుంచి 28 వరకు వారం రోజుల పాటు సాగనున్న ఈ శిబిరంలో స్వచ్ఛ భారత్ అభియాన్, మొక్కలు నాటడం, ఆరోగ్యం, సాక్షరత, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ పేట జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అపోలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. హేమాద్రి రెడ్డి పాల్గొని శిబిరాన్ని ప్రారంభిం చారు. ఆయన మాట్లాడుతూ, శిబిరంలో భాగంగా స్వచ్ఛ భారత్ అభియాన్, మొక్కలు నాటడం, సాక్షరత కార్యక్రమాలు, కెరీర్ గైడెన్స్, సీపీఆర్ (సిపిఆర్) శిక్షణ, ఆరోగ్య శిబిరం, అవగాహన ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాలంటీర్లు క్రమశిక్షణ తో పాల్గొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన సూచించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. షేక్ జాకీర్ మాట్లాడుతూ, యువతలో సేవాభావం, సామాజిక చైతన్యం పెంపొందించడమే ఈ ప్రత్యేక శిబిరం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఎన్ఆర్ పేట జెడ్పీ హైస్కూల్ హెడ్‌మాస్టర్ రమేష్ అపోలో యూనిర్శిటీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపడుతున్న కార్యక్రమాలను ప్రశంసిస్తూ, విద్యార్థులు విద్యతో పాటు సామా జిక సేవలోనూ ముందుండటం అభినందనీయమని అన్నారు. శిబిరం నిర్వహణకు నిరంతర సహకారం అందించిన జెడ్పీహెచ్ ఎస్ ఎన్ఆర్ పేట గణిత ఉపాధ్యాయుడు హరి బాబును ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయుడు మునిరత్నం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గీత, వీఆర్ఓ సతీష్ కుమార్ పాల్గొని ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరానికి గ్రామస్థాయి నుంచి పూర్తి సహకారం అందజేస్తామని తెలిపారు. శిబిరం మొదటి రోజున స్వచ్ఛ భారత్ అభియాన్‌లో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ రహదారులు, ప్రజా ప్రదేశాలు, పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తూ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గ్రామస్తుల్లో పరిశుభ్రత, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్తులు కలిసి పరిశుభ్రత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 60 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

పంచాయతీలలో పారిశుధ్యం మెరుగు కోసం చర్యలు

చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు

విశాలాంధ్ర-చిత్తూరు: గ్రామ పంచాయతీ లలో పారిశుధ్యం మెరుగు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యల్లో భాగంగా ఎం పి లాడ్స్ కింద గంగాధర నెల్లూరు మండలానికి 20 ఇ-ఆటో ల పంపిణీ చేపట్టామని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయ ప్రాంగణంలో గంగాధర నెల్లూరు మండలానికి సంబంధించి పంపిణీ చేసిన 20 ఇ - ఆటో ల ను చిత్తూరు ఎంపి, ప్రభుత్వ విప్ మరియు గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎంఎల్ఏ వి.ఎం.థామస్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎం పి మాట్లాడుతూ చిత్తూరు పార్లమెంట్ పరిధిలో గల 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉన్న మేజర్ పంచాయతీలు గ్రామ పంచాయతీలలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రస్తుతం గంగాధర నెల్లూరు నియోజకవర్గం గంగాధర నెల్లూరు మండలానికి ఎం పి లాడ్స్ కింద రూ.63 లక్షలతో 20 ఇ - ఆటో లు పంపిణీ చేయడం చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో మిగిలిన అన్ని నియోజకవర్గాలకు పంపిణీ చేస్తామన్నారు. ఈ వాహనాల ద్వారా గ్రామాల్లో చెత్త సేకరణ, తొలగింపు కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇవి కాక కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మరిన్ని వాహనాల ను సమకూర్చే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్ అముద, చూడా చైర్మన్ కఠారి హేమలత, డిపిఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి పేదల పొట్ట కొట్టడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమా?

బి. కె. ఎం. యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్

విశాలాంధ్ర-గూడూరు: ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి పేదల పొట్ట కొట్టడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమా? అని బి.కె.ఎం.యు జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్ ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని సీపీఐ, బి. కె.ఎం. యు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బి.కె.ఎం.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవన విధానాన్ని పూర్తిగా మార్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్గర్ అండ్ ఆజీవిక మిషన్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో వేతనాలు నూరుశాతం కేంద్రమే భరించేదని, ఇప్పుడు రాష్ట్రాలపై 40 శాతం భారం వేయడం వల్ల రాష్ట్రానికి సుమారు రూ.5 వేల కోట్ల నిధులు తగ్గి, పథకం అటకెక్కే ప్రమాదం ఉందన్నారు. సాంకేతికత పేరుతో వేధింపులు, ఆధార్ అనుసంధానం, ఇకెవైసి వంటి కారణాలతో రాష్ట్రంలో ఇప్పటికే 11 లక్షల మంది కార్మికుల పేర్లను తొలగించడం దారుణమని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకానికి పేరు యధావిధిగా కొనసాగించాలన్నారు. అనంతరం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్ , ఏ. ఐ.టి. యు.సి నియోజక వర్గ అధ్యక్షులు సి వి.ఆర్ కుమార్ మాట్లాడుతూ నెట్వర్క్ సమస్య వల్ల వేతనాలు రాక కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును వ్యతిరేకించాలని ఎంపిలను కోరారు.. పేదల బతుకుదెరువును దెబ్బతీసే కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం బి.కె.ఎం.యు నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసా మూర్తి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేయడం బాధాకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడలను విరమించుకోవాలని, అదేవిధంగా పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏ.ఐ.టి.యు.సి నియోజవర్గ కార్యదర్శి నారాయణ, ఏ.ఐ.వై.ఎఫ్ నాయకులు సునీల్, కన్నా సుబ్రమణ్యం, రఘురామయ్య, యాకోబు, సంపూర్ణమ్మ, నరసింహులు శెట్టి, యశ్వంత్, షణ్ముఖ సుందరం తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుడా మేలుకో.. నీ హక్కులు తెలుసుకో..

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం,ఐరాల మండలంలోని అవార్డు స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ రవిమాట్లాడుతూ సోమవారం సాయంత్రం మూడు గంటలకు జాతీయ వినియోగదారుల వార్షికోత్సవ లు కార్యక్రమంకాణిపాకం అగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్వచ్ఛంద సంస్థ రవివినియోగదారుడా మేలుకో నీ హక్కులు కాపాడుకో అనే నినాదాలతోఅగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ర్యాలీ చేసి విద్యార్థులకు అవగాహన కల్పి కల్పించి మీ హక్కులు మీరు కాపాడుకోవాలి అని విద్యార్థిని విద్యార్థులకు ఆయన తెలియ చేశారు జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా వినియోగదారుడా మేలుకో నీ హక్కులను తెలుసుకో" అనే నినాదంతో కాణిపాకం అగరంపల్లి హై స్కూల్ విద్యార్థులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అవగాహనా సమావేశంలో వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, పలు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణకు విద్యార్థి స్థాయి నుంచే అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు. నాణ్యమైన వస్తువులు, సేవలను పరిశీలించే దృష్టి కలిగి, అవగాహనతో కూడిన విజ్ఞానవంతులైన వినియోగదారులుగా అలాగే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం, వినియోగదారుల ఫోరంలో కేసులు దాఖలు చేయడం వంటి విషయాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వినియోగదారుల సంక్షేమం, పరిరక్షణ, హక్కులపై నిర్వహించే అవగాహన కార్యక్రమాలలో ప్రతి విద్యార్థి భాగస్వాములయ్యేలా పాఠశాల యాజమాన్యం కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు వినియోగ విజ్ఞానం, నైపుణ్యాలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. తూనికలు, కొలతలలో జరిగే మోసాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఫేక్ లీడర్ల మాటలు జనం విశ్వసించరు



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఫేక్ లీడర్ల మాటలు జనం విశ్వసించరని.. కేసీఆర్, జగన్ ఇద్దరు ఫేక్ నాయకలు అని టీడీపీ బీసీ విభాగం నాయకులు ఆరోపించారు. సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మరుగున పడిన తన రాజకీయ జీవితాన్ని పునరుజ్జీవనం చేసుకోవడానికి ప్రతీసారీ అటు చంద్రబాబుని, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దోషులుగా చిత్రీకరించి, తెలంగాణా పౌర సమాజాన్ని మోసగించి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న ఫాం హౌస్ పులకేశి కెసిఆర్ ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. చంద్రబాబు అంటే కేవలం ఒక పేరు కాదు.. ఒక బ్రాండ్ అని, ఆయనపై విమర్శలు చేసే ముందు మీ స్థాయి ఏంటో లక్ష సార్లు ఆలోచించుకోవాలని హితవు పలికారు. కెసిఆర్ చెప్పినట్లు ఫేక్ ఒప్పందాలు చేసుకున్నది, ఆయన శిష్యుడు జగన్ పెట్టిన ఇన్వెస్టర్ సమిట్లో అని తెలిపారు. చాలా రోజుల తరువాత నిద్ర లోంచి బయటకు వచ్చి క్రియాశీలకం అయ్యారు కదా, మర్చిపోయి ఉంటారని ఎద్దేవా చేశారు. 2023 మర్చిలో మీ ఫేక్ జగన్, ఒక ఫేక్ ఇన్వెస్టర్ సమ్మిట్ పెట్టాడని. 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని అందరితో ఫోటోలు దిగాడు. ఆ ఒప్పందాలు చేసుకున్నది విశాఖ బీచ్ రోడ్డులో ఉన్న చైనీస్ నూడిల్స్ బండి వాడితో, ఆ వీడియో విపరీతంగా వైరల్ అయిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని, ఇక చంద్రబాబు తెచ్చిన పెట్టుబడుల గురించి ఫాం హౌస్ లో ఉన్న మీకు, బెంగుళూరు ప్యాలెస్ లో ఉన్న మీ శిష్యుడుకి తప్ప, ప్రపంచం మొత్తం కనిపిస్తున్నాయని, ఒకసారి కళ్ళకు వైద్యం చేయించుకొని చూడటానికి ప్రయత్నించమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మణి, గాజుల భగత్, గంగానపల్లి రమేష్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్న బిజెపి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి నీ ఎండగట్టాలి

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

సిపిఐ జిల్లా కార్యదర్శి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర-తిరుపతి: బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మతాలు ప్రాంతాలు భాషలు ఆహారం అలవాట్లు మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం 5 గంటలకు తిరుపతి సిపిఐ కార్యాలయంలో తిరుపతి నగర సమితి సమావేశం రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పి మురళి మాట్లాడుతూ కులాలు, మతాల మధ్య ఘర్షణ లు పెట్టడం తో పాటు పాకిస్తాన్ ని ఎన్నికల్లో వాడుకున్న గత ఎన్నికల్లో బీజేపీ కి సీట్లు గణనీయం గా తగ్గిపోయింది . ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క హామీని కూడా మోడీ అమలు చేయలేదు అన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కారం చేయడం లేదు అన్నారు. కార్మిక చట్టాలను హరించి వేస్తున్నారు అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ కొత్తగా ఒక్క వుద్యోగం ఇవ్వలేదు అన్నారు.రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక అవినీతి విపరీతంగా పెరిగిందని అన్నారు. ప్రభుత్వ భూములు బడా బాబులకు ధార దత్తం చేస్తున్నారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగిస్తున్నారు అన్నారు. దేశంలో రాష్ట్రం లో కూటమి ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రజల లోకి తీసుకెళ్లాలి అన్నారు. అన్ని రకాల ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలు సాగించాలి అన్నారు. అదే సందర్భంలో పార్టీని గ్రామీణ స్థాయి నుండి బలోపేతం చేయాలి అని పిలుపునిచ్చారు. ప్రజా పోరాటాల తో పాటు ప్రభుత్వ తీరును ఎండ గట్టాలీ అంటే కమ్యూనిస్టులు చట్ట సభలలో అడుగు పెట్టాలి అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి అన్నారు. పార్టీ చేస్తున్న పోరాటాలను ప్రజల లోకి తీసుకెళ్లాలి అన్నారు. ఈ సమావేశం లో సిపిఐ నగర్ కార్యదర్శి జె విశ్వనాథ్ జిల్లా కార్యవర్గ సభ్యులు బండి చలపతి ఉదయ్ కుమార్ పద్మనాభం రెడ్డి కృష్ణ మహిళా సంఘం విజయ సురేష్ శీను తదితరులు పాల్గొన్నారు.

ధ్రువన్ చేతుల మీదుగా వృద్ధ ఆశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజవర్గం ఐరాల మండలం, లోని పోలకల గ్రామ పంచాయతి గుడి పల్లి లోని పి. అస్వామి రెండవ వర్ధంతి సందర్భంగా తన మనవడు ధ్రువన్, తమ్ముడు బాలకృష్ణ చేతుల మీదుగా వృద్ధ ఆశ్రమంలోని వృద్ధులకు సోమవారం అన్నదానం చేశారు. ఐరాల మండలంలో గుడిపల్లి గ్రామానికి చెందిన ఆస్వామి రెండవ వర్ధంతి సందర్భంగా తాళంబెడువారి పల్లె గ్రామం నందు గల అనాధ అనాధాశ్రమంలో అనాధలుగా నివసిస్తున్న వంటి వృద్ధులకు ధ్రువన్ చేతుల మీదగా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దాత రాధాకృష్ణ యాదవ్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-కార్వేటి నగరం: దాత వై రాధాకృష్ణ యాదవ్ సేవలు అభినందనీయమని డి ఎం పురం ఉన్నత పాఠశాల హెచ్ఎం నాదముని రెడ్డి, చంగల్ రాజు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయస్థాయిలోకి ఎదగడం చాలా సంతోషకరమన్నారు. బియ్యం పురం విద్యార్థులు నలుగురు టెన్నిస్ వాలీబాల్ లో జాతీయస్థాయిలో క్రీడలు ఆడటానికి వెళ్లేందుకు పూర్వపు విద్యార్థి, మాజీ ఎంపీటీసీ, ప్రస్తుత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి డైరెక్టర్ వై రాధాకృష్ణ యాదవ్ ఆంధ్ర చేత కలెక్ట్ చేసి 17500 చండీగర్ కి వెళ్లడానికి విద్యార్థులకు ఆ పాఠశాల హత్యం నాదముని రెడ్డి దగ్గర అందించారు. గ్రామీణ ప్రాంతంలో పుట్టి మండల స్థాయిలో ఫస్ట్, జిల్లా స్థాయిలో ఫస్ట్, రాష్ట్రస్థాయిలో ఎదిగి, జాతీయస్థాయిలో రావడం గొప్ప విషయమని రాధాకృష్ణ యాదవ్ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా పదవ తరగతిలో మండలానికి మొదటి రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు 10,000 ఐదువేల రూపాయలు చొప్పున బహుమానము అందిస్తానన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే 100% సాధించవచ్చు అన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన ఎగ్జిబిషన్ చక్కగా ఉండడం పై సంతృప్తి వ్యక్తం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.